


# రాయికోడ్ మండల కేంద్రంలో పడకేసిన పరిశుభ్రత

రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పరిశుభ్రత డ్రైడే ఫ్రేడే కార్యక్రమాన్ని చేపట్టి పల్లెల్లో, పట్టణాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్ గా తీర్చిదిద్దాలనుకుంటుంది. కానీ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో రహదారిపై మురికి నీరు ప్రవహిస్తున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. రాయికోడ్ ప్రధాన రహదారిపై ఈ మురికి నీరు గత కొన్ని నెలలుగా ప్రవహిస్తూనే ఉంది.

**రాయికోడ్ డైలీ రిపోర్ట్ బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పరిశుభ్రత డ్రైడే ఫ్రేడే కార్యక్రమాన్ని చేపట్టి పల్లెల్లో, పట్టణాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్ గా తీర్చిదిద్దాలనుకుంటుంది. కానీ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో రహదారిపై మురికి నీరు ప్రవహిస్తున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. రాయికోడ్ ప్రధాన రహదారిపై ఈ మురికి నీరు గత కొన్ని నెలలుగా ప్రవహిస్తూనే ఉంది. మండల పరిషత్, తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈ రహదారికి సమీపంలోనే ఉన్నాయి.ఈ మురికి సువాసనను ఆస్వాదిస్తూ అధికారులు అధికారులు వహనాలపైన, ప్రజలు కాలినడకన రహదారి వెంట ప్రయాణిస్తు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తుంటారు. కానీ రహదారిపై ప్రవహిస్తున్న ఈ మురికి అధికారులకు కానరావడం లేదా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులే పచ్చదనం,పరిశుభ్రత అంటూ ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల పక్కనే ఉన్న ఈ మురికిని అధికారులు చూసిచూడనట్టు వ్యవహరించడం విడ్డూరమంటూ స్థానికంగా అధికారులపై విమర్శలు గుంపుమంటున్నాయి. ఇక వర్షం పడితే ఇంకేముంది రహదారిపై మురికి నీరు వరద నిరుకు తేడా లేకుండా ప్రవహించడంపై అటువైపుగా వెళ్ళాలంటే స్థానికులు అసహనం వ్యక్తం చేస్తుంటారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ కార్యదర్శి పనితీరుకు ఆదర్శప్రాయంగా తీసుకోవాలంటు సెటైర్లు వేస్తున్నారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టనట్టుగా ఉంటే మండల అధికారులైన పట్టించుకోరా అని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు పెదవి విరుస్తున్నారు. మండల కేంద్రంలో రెండు వైపులా డ్రైనేజ్ సమస్య ఉంది. డ్రైనేజ్ సమస్య ఉండడంతో మురికి నీరు వెళ్లడానికి వీలు లేక ఇలా రహదారులపై నదిలా ప్రవహించాడంతో కాలినడకన వెళ్లే ప్రజల దుస్తులపై రంగు పడుద్ది అన్నట్టు ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రారంభోత్సవ సమయంలో ప్రధానంగా నెలకొన్న డ్రైనేజీ వ్యవస్థ గురించి రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. డ్రైనేజీ పనులు మొదలయ్యేది ఎప్పుడు, మురికి సమస్య తీరేదెన్నాడో అని గ్రామస్తులు వాపోతున్నారు. డ్రైనేజీ పనులు ప్రారంభం అయ్యేంతవరకు అయినా ఈ మురికిని ఆపాలంటూ స్థానిక ప్రజలు కోరుతున్నారు.




## ఎవరెస్ట్ ఆర్గానిక్ ప్రైవేట్ ఎత్తివేయాలని అమనిరాహారదీక్షకి సిద్ధం కావాలి

**సంగారెడ్డి జిల్లా, డైలీ రిపోర్ట్ బ్యూరో:** సదాశివపేట మండలం ,ఆరూర్ గ్రామ శివారులో గల ఎవరెస్టు ఆర్గనిక్స్ రసాయన పరిశ్రమ నిబంధనలకి విరుద్ధంగా రసాయన వ్యర్థాలని కంపెనీ పరిసరాలలో వదలడం ద్వారా కంపెనీ చుట్టు ప్రక్కల 15 గ్రామాల వరకు నష్టం జరుగుతుంది. భూగర్భ జలాలు తాగేందుకు పనికి రాకుండా కలుషితం అయ్యాయి. కంపెనీ చుట్టూ ఉన్న పంట పోలాలలో పంటలు పండడం లేదు, ప్రతిరోజు వచ్చే దుర్వాసనతో రాత్రి పడుకోలేకున్నాము.. కంపెనీ పక్కనే ఉన్న లక్ష్మీ నారాయణ చెరువు చెరువు పూర్తిగా కలుషితం అయ్యింది. ఈ కంపెనీ కాలుష్యం వలన మన గ్రామాల ప్రజలు రోగాల బారిన పడుతున్నాం. ఈ విషయం పై జిల్లా పర్యావరణ అధికారులకు,కలెక్టర్ గారికి ఇతర ఉన్నత అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న లాభం లేకుండా పోయింది. అందుకే కోనాపూర్ గ్రామం నుండి మేము పాదయాత్ర చేస్తూ రాష్ట్ర కాలుష్య నియంత్రణ వెళ్లి రావడం జరిగింది మన బాధను ఎవ్వరు కూడా అర్థం చేసుకోవడం లేదు , ఎవరెస్ట్ ఆర్గానిక్ పరిశ్రమను తక్షణమే మూసివేసి కాలుష్యం భారీ నుండి మా గ్రామ ప్రజలని కాపాడాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ అమర నిరాహార దీక్షకి సిద్ధమవుతున్న మీరు కూడా సిద్ధంగా ఉండండి ప్రజలారా

ఇట్లు
Mr_kanna_sai



## తెలంగాణ టీపిసిసి అధ్యక్షుని కలిసిన మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడుగా నియమితులైన శ్రీ. మహేష్ కుమార్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి అభినందనలు తెలిపిన బోథ్ మాజీ శాసనసభ్యులు శ్రాథోడ్ బాపురావు గారు మరియు మాజీ మంత్రివర్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాజీ ఖానాపూర్ శాసనసభ్యులు శ్రీ అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ విట్టల్ రెడ్డి మాజీ డైరి చేర్మెన్ శ్రీ లోక భూమారెడ్డి తులా అరుణ్ తదితరులు పాల్గొన్నారులి

